క్లుప్తంగా

జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణం పరిశీలన



రేపల్లె: జగనన్న గృహ నిర్మాణ లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణం ప్రారంభించాలని ఆర్డీఓ జగన్నాథం పార్థసారథి అన్నారు. హౌసింగ్ డే సందర్భంగా పట్టణంలోని జగనన్న కాలనీని శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు ప్రభుత్వం సాయం అందజేస్తుందని చెప్పారు. గ్రామ సచివాలయ, మున్సిపల్ సిబ్బంది లబ్ధిదారులను చైతన్యపరచాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విజయసారథి పాల్గొన్నారు.

రాజు కాల్వలో ఉచిత పశు వైద్యశిబిరం

రేపల్లె రూరల్: రైతు ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వమని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి రైతు పక్షపాతి అని జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డ్ మెంబర్, సర్పంచి తలశిల శ్రీనివాస రావు అన్నారు. పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మండలంలోని రాజుకాల్వ గ్రామంలో శనివారం నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. పాడిపశువుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగనన్న అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, వాటిని పశుయజమానులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా 112 గేదెలు, దూడలకు, 6 తెల్ల పశువులకు గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు వేశారు. అదే విధంగా పశువైద్యాధికారి 59 గేదెలును పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో గోపాల మిత్రలు జి.దేవర్ధనరావు, శివకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ చీరాల రాజబాబు, సచివాలయం కన్వీనర్ మల్ల మహేష్, మాజీ నీటి సంగం ప్రెసిడెంట్ తలశిల సీతారామయ్య పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం



రేపల్లె రూరల్: మండలంలోని గంగడిపాలెం పంచాయతీ జొన్నవారిపాలెం స్కూల్ గ్రౌండ్స్‌లో మోపిదేవి రాజీవ్ యువసేన ఆధ్వర్యంలో రెండురోజుల పాటు నిర్వహించనున్న గుంటూరు- కృష్ణా జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలు శనివారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. పోటీలను చోడాయపాలెం ఎస్‌ఐ శివప్రసాద్ ప్రారంభించారు. పోటీల నిర్వాహకుడు, గంగడిపాలెం సర్పంచి తిరుమలశెట్టి శివాజీ మాట్లాడుతూ పోటీలకు వివిధ జిల్లాల నుంచి 16 జట్లు హాజరయ్యాయన్నారు. చివరి రోజు ఆదివారం విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో రాజుకాల్వ సర్పంచి తలశిల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఏపీఎంగా శ్రీమన్నారాయణ బాధ్యతలు స్వీకారం



భట్టిప్రోలు: భట్టిప్రోలు మండల సమాఖ్య అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్‌గా గుడిమెట్ల శ్రీమన్నారాయణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన కొల్లూరు ఏపీఎంగా పని చేస్తూ ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేసిన కొండూరు శోభన్ బదిలీపై వేమూరు వెళ్లారు. శ్రీమన్నారాయణ మాట్లాడుతూ మండల సమాఖ్యను సిబ్బంది, యానిమేటర్ల సహకారంతో అభివృద్ధి పథంలో తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

భట్టిప్రోలు ఎస్‌ఐ బాధ్యతలు స్వీకారం



భట్టిప్రోలు: స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్‌ఐగా ఎ.చంద్రశేఖర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. చంద్రశేఖర్ చీరాల-1 టౌన్ నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేసిన వై.సురేష్, వీఆర్‌కు వెళ్లారు. ఎస్‌ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల విషయంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.

డిపాజిట్లపై వడ్డీ రేటు 10 శాతానికి పెంపు

'కాకతీయ' చైర్మన్ డీఎల్ కాంతారావు

తెనాలి: పోస్టల్ ఉద్యోగుల కళాపరిషత్ వ్యవస్థాపకుడు, కాకతీయ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ డీఎల్ కాంతారావు జన్మదినం సందర్భంగా ఖాతాదారుల డిపాజిట్లపై వడ్డీ రేటును 9 నుంచి 10 శాతానికి పెంచారు. బ్యాంకులో శనివారం జరిగిన జన్మదిన వేడుకల్లో చైర్మన్ డీఎల్ కాంతారావు ఈ ప్రకారం ప్రకటన చేశారు. జన్మదినం సందర్భంగా పలువురు ప్రముఖులు కాంతారావును సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, అర్బన బ్యాంక్ మాజీ చైర్మన్ మంగమూరి హరిప్రసాదరావు, రోటరీ క్లబ్ సభ్యుడు కన్నెగంటి మురళీకృష్ణ, న్యాయవాది వెలినేని రాఘవయ్య, తెనాలి డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కొల్లూరు సురేష్, కాకతీయ బ్యాంక్ డైరెక్టర్లు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

● జగనన్న నువ్వే మా భవిష్యత్



స్థానిక జగనన్న లే అవుట్‌లో 'జగనన్న నువ్వే మా భవిష్యత్... థ్యాంక్యూ సీఎం సార్' అంటూ ముస్లిం మహిళలు, చిన్నారులు ప్లకార్డులు ప్రదర్శించారు. శనివారం హౌసింగ్ డే పురస్కరించుకుని గృహ నిర్మాణ లబ్ధిదారులతో జిల్లా స్థాయి అధికారులు నిర్వహించిన సమావేశంలో భాగంగా కో-ఆప్షన్ సభ్యులు షేక్ సలీమ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ రామ నవమి రోజు లే-అవుట్‌లో 35 ముస్లిం కుటుంబాలు గృహాలు నిర్మించుకునేందుకు ముందుకు రాగా, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున శంకుస్థాపన చేశారు. శనివారం మరో 70 మంది గృహాలు కట్టుకునేందుకు ముందుకొచ్చారు.

–భట్టిప్రోలు

ఇళ్ల నిర్మాణానికి సమన్వయంతో పని చేయాలి

జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్

భట్టిప్రోలు: నవరత్నాలు...పేదలందరికి గృహాలు నిర్మించుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బృహత్తరమైన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని బాపట్ల జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జేవీఎస్ఆర్‌కెవీ ప్రసాద్ అన్నారు. భట్టిప్రోలు లే-అవుట్‌లో శనివారం హౌసింగ్ డే పురస్కరించుకుని గృహ నిర్మాణ లబ్ధిదారులతో జిల్లా స్థాయి అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాపట్ల జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ఎం.హనుమంతరావు, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్, వేమూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి డాక్టర్ బొంతా అర్జునరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ గృహ నిర్మాణ పథకం పేదల పాలిట వరమని పేర్కొన్నారు. వలంటీర్ల దగ్గర నుంచి మండల స్థాయి అధికారుల వరకు ఏ ఒక్కరూ లే-అవుట్లలో నిర్మాణాలకు తమకు సంబంధం లేదనకుండా పని చేసినప్పుడే నూరు శాతం లక్ష్యాలను చేరుకోగలమని పేర్కొన్నారు. ఇప్పటి వరకు లే అవుట్లలో తాగునీరు, విద్యుత్ సమస్యలు పరిష్కరించినట్లు చెప్పారు. ఇళ్ల నిర్మాణానికి ఇబ్బందులు చెప్పాలని లబ్ధిదారులను కోరారు. తాగునీటి పైపులు ధ్వంసమైనా పట్టించుకోవడం లేదని అధికారుల దృష్టికి తీసుకు రాగా లే-అవుట్లలో పైప్‌లైన్ల మరమ్మతులకు చర్యలు తీసుకునేలా సర్పంచి దారా రవి కిరణ్మయి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శివకృష్ణలతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. సమావేశానికి జిల్లా కలెక్టర్ కె.విజయకృష్ణన్ అనివార్య కారణాల వలన రాలేక పోయారని తెలిపారు. ప్రస్తుతం గృహాలు నిర్మించుకునేందుకు 70 మంది ముందుకు రాగా మరో వారం పదిరోజుల్లో జిల్లా కలెక్టర్ ఈ లే-అవుట్‌ను సందర్శించే నాటికి 100 మంది గృహాలు నిర్మించుకునేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు. లే-అవుట్లలో మెరక తోలేందుకు కూడా సన్నాహాలు జరుగుతున్నాయని వివరించారు. సమావేశంలో ఎంపీడీఓ గుమ్మా చంద్రశేఖరరావు, ట్రాన్స్‌కో ఏడీఏ ఎస్.భాస్కరరావు, సర్పంచి దారా రవికిరణ్మయి, ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయ భాస్కరి, ఎంపీటీసీ సభ్యురాలు కొతరపు పద్మావతి, హౌసింగ్ డీఈ రవి కుమార్, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, హౌసింగ్, ట్రాన్స్‌కో ఏఈలు శేతు రామచంద్రరరావు, శివకృష్ణ, రావూరి సౌమ్య, ఏడుకొండలు, భట్టిప్రోలు, వేమూరు మండల సమాఖ్య ఏపీఎంలు గుడిమెట్ల శ్రీమన్నారాయణ, కొండూరు శోభన్, పంచాయతీ కార్యదర్శులు పి.శ్రీనివాసరావు, రామ్‌కుమార్ పాల్గొన్నారు.

వేమూరులో..

వేమూరు: జగనన్న కాలనీ లబ్ధిదారులందరు ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ సునీత పేర్కొన్నారు. వేమూరు మండల కేంద్రంలోని జగనన్న లేఅవుట్‌లో లబ్ధిదారులతో సమావేశం శనివారం నిర్వహించారు. ఆమె మాట్లాడతూ జగనన్న కాలనీల్లో ప్రభుత్వం అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు.



భట్టిప్రోలు లే-అవుట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్

పది పరీక్షలకు పగడ్బందీ ఏర్పాట్లు

వేమూరు: పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యా శాఖాధికారి కాజా లక్ష్మీనారాయణ తెలిపారు. వేమూరు ప్రభుత్వం ఉన్నత పాఠశాలల్లో ఏర్పాట్లను శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి 18వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో 2,074 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు చెప్పారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

రేపటి నుంచి పదో తరగతి పరీక్షలు

కర్లపాలెం: పదో తరగతి పరీక్షలు సోమవారం ఉదయం నుంచి ప్రారంభం కానున్నాయని ఎంఈఓ టీయూమనోరంజని శనివారం తెలిపారు. ఏర్పాట్లు పూర్తయ్యాయని మండల పరిధిలోని యాజలి, ఎంపీ రాజుపాలెం, చింతాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.



వేమూరులో పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న మండల విద్యాశాఖాధికారి లక్ష్మీనారాయణ

ఫార్మసీ రంగానికి ఉజ్వల భవిష్యత్



మాట్లాడుతున్న ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు

బాపట్ల: ఫార్మసీ రంగానికి ఉజ్వల భవిష్యత్ ఉందని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. బాపట్ల కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో హాస్టల్ డేని శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ముప్పలనేని మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నతస్థితికి చేరుకోవాలని సూచించారు. కోవిడ్ తరువాత ఫార్మసీ రంగం ప్రాధాన్యం పెరిగిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి మానం నాగేశ్వరరావు, డి.రామ్‌మోహన్‌రావు, దిలీప్‌కుమార్, డాక్టర్ వి.సాయికిషోర్ పాల్గొన్నారు.

భట్టిప్రోలులో ప్రముఖుల విగ్రహాల ప్రతిష్ట

భట్టిప్రోలు: భట్టిప్రోలు బౌద్ధ స్థూపం సమీపంలో వివేకానంద విగ్రహ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ప్రముఖుల విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం శనివారం నిర్వహించారు. సుప్రసిద్ధ గాయకులు ఘంటసాల వెంకటేశ్వరరావు, సుభాష్ చంద్రబోస్, స్వామి వివేకానంద, అల్లూరి సీతారామరాజు, శ్రీ కృష్ణదేవరాయలు విగ్రహాలను నెలకొల్పారు. ప్రముఖ వాస్తు శిల్పి వంగర చలమయ్య సిద్ధాంతి ఈ సందర్భంగా మంతోచ్ఛరణ నిర్వహించారు. బండారు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాసరావు, కె.చిదంబరం, నాగ రమేష్, తిరువీధుల వెంకటేశ్వర్లు, మూర్తి, చందలూరి రామకోటేశ్వరరావు, సీహెచ్ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.



భట్టిప్రోలులో ప్రముఖుల విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న నిర్వాహకులు

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కాపాడుకుందాం

కర్లపాలెం: విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కాకుండా కాపాడుకుందామని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బి.శామ్యూల్ పేర్కొన్నారు. ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణకు 700 రోజులుగా నిర్వహిస్తున్న నిరాహార దీక్షలకు మద్దతుగా శనివారం కర్లపాలెంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. శామ్యూల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేసే ప్రయత్నాలను నిలిపివేసి సొంత గనులను కేటాయించాలని డిమాండ్‌చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ జె.భాగ్యశ్రీధర్ మాట్లాడుతూ ఎంతో మంది ఉద్యమకారుల బలిదానాల వలన ఆంధ్రులకు వచ్చిన ఉక్కు కర్మాగారంను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ పేరుతో కార్పొరేట్ బడాబాబులకు దారాదత్తం చేయటం సరైంది కాదన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్మికులు సన్నమూరి శ్రీనివాసరావు, కరిముల్లా, రాఘవాచారి, షంషద్దీన్ స్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రతతో ప్రమాదాల నుంచి రక్షణ

పట్నంబజారు: డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సెల్ సెక్రటరీ కలపాల రత్నకుమార్ చెప్పారు. స్వర్ణభారతీనగర్‌లోని ఆర్టీవో కార్యాలయంలో శనివారం లారీ, స్కూల్ బస్సు, ఆటో డ్రైవర్లకు రహదారి భద్రతలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారుఉ. సదస్సుకు డీటీసీ షేక్ కరీం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి రత్నకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క డ్రైవర్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. చిన్న చిన్న తప్పిదాలతో ప్రమాదాలు జరిగి పలువురు మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనుకోకుండా ప్రమాదం జరిగితే డ్రైవర్‌తో పాటు ప్రయాణికులకు కూడా బీమా వర్తిస్తుందని తెలిపారు. మోటారు వెహికల్ యాక్ట్‌కు సంబంధించి సుప్రీం కోర్టు, హైకోర్టు జారీ చేసిన చట్టాలపై అవగాహన కల్పించారు. లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ జీవరత్నం మాట్లాడుతూ మైనర్ల ర్యాష్ డ్రైవ్ వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపేవారు అధికమయ్యారని, పలువురు ట్రిపుల్ డ్రైవ్ చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. లైసెన్స్ వచ్చిన తర్వాతే పిల్లల చేతికి వాహనం ఇవ్వాలని సూచించారు. నియమ, నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలు అరికట్టవచ్చని తెలిపారు. డీటీసీ కరీం మాట్లాడుతూ పూర్తిస్థాయిలో ప్రతి వాహన డ్రైవర్ నిబంధనలు పాటించాలన్నారు. ఎప్పటికప్పుడు రోడ్డు భద్రతకు సంబంధించి నిబంధనలు పాటించనివారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. రహదారి భద్రతకు సంబంధించి డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంవీఐలు గోపాల్, సౌజన్య, ఉషాకిరణ్ పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి రత్నకుమార్, పక్కన జీవరత్నం,డీటీసీ కరీం

భారతదేశం విజ్ఞాన శాస్త్రానికి పుట్టినిల్లు

● కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ శాస్త్ర సలహాదారు డాక్టర్ సతీష్‌రెడ్డి



పుస్తకావిష్కరణ చేస్తున్న డాక్టర్ సతీష్‌రెడ్డి, కేఎల్‌యూ రిజిస్ట్రార్ సుబ్బారావు తదితరులు

తాడేపల్లి రూరల్: భారతదేశం విజ్ఞాన శాస్త్రానికి పుట్టినిల్లు అని కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ శాస్త్ర సలహాదారు డాక్టర్ సతీష్‌రెడ్డి అన్నారు. శనివారం వడ్డేశ్వరంలోని కేఎల్ విశ్వవిద్యాలయంలో స్వాతంత్య్ర సమరంలో విజ్ఞాన శాస్త్రం పుస్తకావిష్కరణ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి సతీష్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనం అలవరుచుకోవాలన్నారు. విజ్ఞాన శాస్త్ర ఆవశ్యకతను అవగతం చేసుకోవాలని చెప్పారు. ఆర్యభట్ట, చరకుడు, సుశ్రుతుడు వంటి మహా శాస్త్రవేత్తలు పూర్వకాలంలోనే భారతదేశంలో విజ్ఞాన శాస్త్రంలో పలు ఆవిష్కరణలు చేశారని గుర్తుచేశారు. మన దేశానికి స్వాతంత్య్రం రాకముందే జగదీష్ చంద్రబోస్, సర్ సీవీ రామన్, ప్రపుల్ల చంద్రరే, మహీంద్రాలాల్ వంటి వారు సమాజానికి విజ్ఞాన ఫలాల్ని అందించారని వివరించారు. అనంతరం స్వాతంత్య్ర సమరంలో భారత శాస్త్రవేత్తలు పుస్తకాన్ని ఆవిష్కరించి, రచయిత జయంత్ సహస్ర బుద్ధేను అభినందించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రొ వైస్ చాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సుబ్రహ్మణ్యం, స్కూల్ ఆఫ్ ప్లానింగ్, ఆర్కిటెక్చర్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ శ్రీకొండ, విజ్ఞాన భారతి ఆంధ్రప్రదేశ్ అధ్యాపకులు డాక్టర్ పి.ఎస్.అవధాని తదితరులు పాల్గొన్నారు.

సినిమా రంగం అందరిదీ అయినప్పుడే పరిపూర్ణత

● వీసీ ఆచార్య పి.రాజశేఖర్
● సినిమా- సామాజిక ఔచిత్యంపై నేషనల్ వర్క్‌షాప్ ప్రారంభం

ఏఎన్‌యూ: సినిమా రంగం సమాజంలోని అన్ని వర్గాలది అయినప్పుడే పరిపూర్ణత చోటు చేసుకుంటుందని వీసీ ఆచార్య పి.రాజశేఖర్ తెలిపారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో 'సినిమా- సామాజిక ఔచిత్యం' అనే అంశంపై మూడు రోజులపాటు నిర్వహిస్తున్న నేషనల్ వర్క్‌షాప్‌ను శనివారం వీసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ కోట్లాది రూపాయలు వెచ్చించి భారీ వ్యయంతో చిత్రాలు నిర్మిస్తుండటం వల్ల ప్రతిభ ఉన్న యువత సినిమారంగంలో అడుగు పెట్టలేకపోతున్నారని పేర్కొన్నారు. భారత్ వంటి దేశాలలో అంత ఖర్చు చేసి సినిమాలు నిర్మించాల్సిన అవసరం ఉందా అనేది ప్రశ్నించుకోవాలన్నారు. సినిమా అంటే వినోదం మాత్రమే కాదని, విజ్ఞానం, సంస్కృతి, వివక్షతలను తొలగించేదని పేర్కొన్నారు. ప్రపంచంలో ఏ సంస్కృతి ఆధిపత్యం ఉన్నా అన్ని వర్గాల మనుసులు గెలుచుకునే సామాజిక ఔచిత్యాన్ని సినిమారంగం ఎప్పటికీ అనుసరించాలని సూచించారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత, సినీ దర్శకుడు గిరీష్ కాసరవెల్లి ప్రసంగిస్తూ చాలా సినిమాలలో ప్రారంభంలో సామాజిక, సాంస్కృతిక కోణం ఉన్నప్పటికీ వాటి ముగింపు ఆ కోణంలో ఉండటం లేదన్నారు. దీంతో ప్రేక్షకులకు ఆ సినిమా తమకు అవసరమైన కోణంలో అర్థం చేసుకోలేకపోతున్నారని తెలిపారు. సమాజంలో ఉన్న అనేక సమస్యలకు పరిష్కారం చూపేందుకు సినిమా మంచి వేదిక అన్నారు. సదస్సు డైరెక్టర్ డాక్టర్ జె. మధుబాబు సదస్సు నిర్వహణ ఉద్దేశాన్ని వివరించారు. సినీ దర్శకులు సి.ఉమామహేశ్వరరావు, న్యూఢిల్లీ జామియా యూనివర్సిటీ అధ్యాపకుడు డాక్టర్ కృష్ణ శంకర్, కేరళ సెంట్రల్ యూనివర్సిటీ అధ్యాపకుడు డాక్టర్ వెల్లక్కిల్ రాఘవన్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సీహెచ్ స్వరూపరాణి, ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీనివాసరెడ్డి, జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ జి.అనిత ప్రసంగించారు. సినీ విశ్లేషకులు డాక్టర్ రెంటాల జయదేవ, పలువురు సినీరంగ ప్రతినిధులు, యూనివర్సిటీ అధికారులు పాల్గొన్నారు.



సినీ దర్శకుడు గిరీష్ కాసరవల్లిని సన్మానిస్తున్న వీసీ రాజశేఖర్

ఉపాధి పనులు కల్పించకుంటే చర్యలు

ప్రజావేదికలో జిల్లా పీడీ శంకర్ నాయక్

పిట్టలవానిపాలెం: మండలంలో ఉపాధి హామీ పథకం కింద పనిచేసింది రూ.5 కోట్ల విలువైన పనులేనా అని డ్వామా పీడీ శంకర్ నాయక్ అసహనం వ్యక్తం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీలలో భాగంగా ప్రజావేదిక శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 14 పంచాయతీలలో పనిదినాలు చాలా తక్కువగా ఉన్నాయని అన్నారు. కూలీలకు ఏడాదికి 100 రోజులు తప్పనిసరిగా పని కల్పించాలని ఆదేశించారు. ఈ ఏడాది ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి దినసరి వేతనం రూ.272లుగా ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. పని కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

మొక్కలు ఎక్కడ ..?

ఉపాధి హామీ పథకంలో నాటినమొక్కలు అధిక శాతం చనిపోయాయని సామాజిక తనిఖీలలో గుర్తించారు. ప్రభుత్వం ఖాజీపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 100 కొబ్బరి మొక్కలు నాటితే 11 మొక్కలు మాత్రమే బతికాయని మిగిలినవి చనిపోయినట్లుగా గుర్తించారు. పాఠశాలలో మొక్కలు చనిపోవడం ఏమిటని ప్రశ్నించారు. పాఠశాలలో నాటిన మొక్కలను విద్యార్థులకు దత్తత ఇవ్వాలని సూచించారు. ఒక మొక్కను పెంచే బాధ్యత ఒక విద్యార్థికి కేటాయించాలని అవసరమైతే ఆ మొక్క వద్ద ఆ విద్యార్థి పేరు రాసేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ షేక్ బాజి, ఎంపీడీఓ పద్మజ, డీఎల్‌డీఓ సువార్త ఉన్నారు.

5న కేంద్ర విధానాలకు నిరసనగా ర్యాలీ

బాపట్ల అర్బన్: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఢిల్లీలో 5న నిర్వహించనున్న కార్మిక, కర్షక ర్యాలీని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సి.హెచ్.మజుందార్ కోరారు. బాపట్ల పాత బస్టాండ్‌లోని ఆటో స్టాండ్ వద్ద శనివారం పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మజుందార్ మాట్లాడుతూ ఐదు లక్షల మంది ర్యాలీకి హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం ధరలను పెంచి, ఉద్యోగుల హక్కులను విఘాతం కలిగిస్తోందని ఆరోపించారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని ఇచ్చిన హామీ ఇంత వరకు అమలు చేయలేదన్నారు. విద్యుత్ చట్టం తీసుకొచ్చి విద్యుత్ మొత్తాన్ని ప్రైవేటు పరం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు వై.శ్రీనివాసరావు, మూర్తి, కృష్ణ పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

4న జిల్లా తొలి వసంతం వేడుకలు

బాపట్ల అర్బన్: పద్యం పుట్టిన గడ్డ, తెలుగు తల్లికి పుట్టినిల్లు బాపట్ల జిల్లా తొలి వసంత వేడుకలు ఏప్రిల్ 4 నిర్వహించనున్నట్లు ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పీసీ సాయిబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కోన రఘుపతి, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పాల్గొంటారన్నారు. ఆంధ్ర రాష్ట్రం చారిత్రక యుగంలోకి ప్రథమంగా ప్రవేశించింది బాపట్ల జిల్లా అన్నారు. దేశంలోనే అత్యంత పురాతనమైన మౌర్యుల కాలానికి సంబంధించిన శాసనాలు బాపట్ల జిల్లాలోని భట్టిప్రోలు బౌద్ధ స్థూపం వద్ద లభ్యమయ్యాయి అన్నారు. ఆంధ్రుల చరిత్ర భట్టిప్రోలు తోనే ప్రారంభమైందని వివరించారు. అలాగే రెండో బుద్ధుడిగా పేరుగాంచిన ఆచార్య నాగార్జునుడి జన్మస్థలం కర్లపాలెం మండలంలోని యాజలి, బాపట్ల జిల్లాలోని చందోలు ఎంతో ప్రసిద్ధి చెందిన గ్రామం కాగా 14వ శతాబ్దంలో జిల్లాలోని అద్దంకి రెడ్డి రాజుల రాజధానిగా వెలుగొందిందని పేర్కొన్నారు. తెలుగులో మొట్టమొదటి పద్య శాసనం బాపట్ల జిల్లా అద్దంకిలో 1900 ప్రాంతంలో లభించిందని చెప్పారు. ఇంత ఘనమైన చరిత్ర కలిగిన బాపట్ల జిల్లా తొలి వసంత వేడుకలు 2023 ఏప్రిల్ 4న రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. వేడుకల్లో 'హాలో బాపట్ల జిల్లా సమాచార దర్శిని' ఆవిష్కరణ కార్యక్రమం రైస్ మిల్లర్స్ అసోసియేషన్, 'సెర్ప్' సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పీజీ సీట్ల మంజూరుపై సంబరాలు

గుంటూరు మెడికల్: గుంటూరు వైద్య కళాశాల, గుంటూరు జీజీహెచ్ జనరల్ సర్జరీ వైద్య విభాగంలో పీజీ సీట్లు 19 ఒకేసారి మంజూరవడంపై ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నీలం ప్రభావతి హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆసుపత్రి సూపరింటెండెంట్ కార్యాలయంలో జనరల్ సర్జరీ వైద్య విభాగాధిపతి డాక్టర్ పద్మశ్రీతో కలసి పలువురు వైద్యులు మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరిపారు. ప్రస్తుతం జనరల్ సర్జరీ వైద్య విభాగంలో పది పీజీ సీట్లు ఉండగా, 19 సీట్లు అదనంగా మంజూరు చేస్తూ ఎన్ఎంసీ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. జనరల్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ పద్మశ్రీ ఆధ్వర్యంలో ఎన్ఎంసీ (నేషనల్ మెడికల్ కమిషన్) తనిఖీల సమయంలో వైద్యులు అన్ని వసతులు ఏర్పాటు చేసి సీట్లు మంజూరయ్యేలా చేశారు. ఈ నేపథ్యంలో పలువురు జనరల్ సర్జరీ వైద్యులు జనరల్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ పద్మశ్రీకి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డెప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సంధ్యావళి, అడ్మినిస్ట్రేటర్ బి.ప్రవీణ్‌కుమార్, పలువురు సర్జరీ వైద్యులు పాల్గొన్నారు.



డాక్టర్ ప్రభావతి, డాక్టర్ పద్మశ్రీలను అభినందిస్తున్న వైద్యులు, సిబ్బంది

విజయకీలాద్రిపై వార్షిక వేడుకలు



తాడేపల్లిరూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని సీతానగరం విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై అష్ట లక్ష్ములను ప్రతిష్టించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రథమ వార్షికోత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామి మంగళాశాసనములతో త్రిదండి అహోబిల రామానుజ జీయర్‌స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉదయం 8 నుంచి 10 గంటల వరకు తిరుమంజన సేవ, అలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. 10 గంటల నుంచి సహస్ర నామార్చన, కుంకుమార్చన, ప్రసాద నివేద కార్యక్రమాలు నిర్వహించి అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం 6.30 గంటలకు తిరువీధి సేవలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారని జీయర్ ఆశ్రమ నిర్వాహకులు పురాణం వెంకటాచార్యులు తెలిపారు. కార్యక్రమంలో వేదపాఠశాల విద్యార్థులు, విజయకీలాద్రి అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

12 నుంచి బాలికలకు క్రికెట్ ఉచిత కోచింగ్ క్యాంపు

తెనాలి అర్బన్: తెనాలి యంగ్ క్రికెటర్స్ ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ నెల 12 నుంచి బాలికలకు ఉచిత క్రికెట్ కోచింగ్ క్యాంపును నిర్వహించనున్నట్లు ఎస్.సువర్ణరాజు శనివారం ఒకప్రకటనలో తెలిపారు. 15సంవత్సరాలు నిండిన బాలికలకు సీనియర్ కోచ్ డి.వి.పి.జాన్సన్ పర్యవేక్షణలో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న బాలికలు 77807 95880లో సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

క్లుప్తంగా

జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణం పరిశీలన



రేపల్లె: జగనన్న గృహ నిర్మాణ లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణం ప్రారంభించాలని ఆర్డీఓ జగన్నాథం పార్థసారథి అన్నారు. హౌసింగ్ డే సందర్భంగా పట్టణంలోని జగనన్న కాలనీని శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు ప్రభుత్వం సాయం అందజేస్తుందని చెప్పారు. గ్రామ సచివాలయ, మున్సిపల్ సిబ్బంది లబ్ధిదారులను చైతన్యపరచాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విజయసారథి పాల్గొన్నారు.

రాజు కాల్వలో ఉచిత పశు వైద్యశిబిరం

రేపల్లె రూరల్: రైతు ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వమని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి రైతు పక్షపాతి అని జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డ్ మెంబర్, సర్పంచి తలశిల శ్రీనివాసరావు అన్నారు. పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మండలంలోని రాజుకాల్వ గ్రామంలో శనివారం నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. పాడిపశువుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగనన్న అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, వాటిని పశుయజమానులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా 112 గేదెలు, దూడలకు, 6 తెల్ల పశువులకు గాలికుంటూ వ్యాధి నివారణ టీకాలు వేశారు. అదే విధంగా పశువైద్యాధికారి 59 గేదెలను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో గోపాల మిత్రలు జి.దేవర్ధనరావు, శివకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ చీరాల రాజబాబు, సచివాలయం కన్వీనర్ మల్ల మహేష్, మాజీ నీటి సంగం ప్రెసిడెంట్ తలశిల సీతారామయ్య పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం



రేపల్లె రూరల్: మండలంలోని గంగడిపాలెం పంచాయతీ జొన్నవారిపాలెం స్కూల్ గ్రౌండ్స్‌లో మోపిదేవి రాజీవ్ యువసేన ఆధ్వర్యంలో రెండురోజుల పాటు నిర్వహించనున్న గుంటూరు- కృష్ణా జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలు శనివారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. పోటీలను బోడాయపాలెం ఎస్‌ఐ శివప్రసాద్ ప్రారంభించారు. పోటీల నిర్వాహకుడు, గంగడిపాలెం సర్పంచి తిరుమలశెట్టి శివాజీ మాట్లాడుతూ పోటీలకు వివిధ జిల్లాల నుంచి 16 జట్లు హాజరయ్యాయన్నారు. చివరి రోజు ఆదివారం విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో రాజుకాల్వ సర్పంచి తలశిల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఏపీఎంగా శ్రీమన్నారాయణ బాధ్యతలు స్వీకారం



భట్టిప్రోలు: భట్టిప్రోలు మండల సమాఖ్య అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్‌గా గుడిమెట్ల శ్రీమన్నారాయణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన కొల్లూరు ఏపీఎంగా పని చేస్తూ ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేసిన కొండూరు శోభన్ బదిలీపై వేమూరు వెళ్లారు. శ్రీమన్నారాయణ మాట్లాడుతూ మండల సమాఖ్యను సిబ్బంది, యానిమేటర్ల సహకారంతో అభివృద్ధి పథంలో తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

భట్టిప్రోలు ఎస్‌ఐ బాధ్యతలు స్వీకారం



భట్టిప్రోలు: స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్‌ఐగా ఎ.చంద్రశేఖర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. చంద్రశేఖర్ చీరాల-1 టౌన్ నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడ పని చేసిన వై.సురేష్, వీఆర్‌కు వెళ్లారు. ఎస్‌ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల విషయంలో కట్టు దిట్టమైన చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.

డిపాజిట్లపై వడ్డీ రేటు 10 శాతానికి పెంపు

'కాకతీయ' చైర్మన్ డీఎల్ కాంతారావు

తెనాలి: పోస్టల్ ఉద్యోగుల కళాపరిషత్ వ్యవస్థాపకుడు, కాకతీయ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ డీఎల్ కాంతారావు జన్మదినం సందర్భంగా ఖాతాదారుల డిపాజిట్లపై వడ్డీ రేటును 9 నుంచి 10 శాతానికి పెంచారు. బ్యాంకులో శనివారం జరిగిన జన్మదిన వేడుకల్లో చైర్మన్ డీఎల్ కాంతారావు ఈ ప్రకారం ప్రకటన చేశారు. జన్మదినం సందర్భంగా పలువురు ప్రముఖులు కాంతారావును సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, అర్బన బ్యాంక్ మాజీ చైర్మన్ మంగమూరి హరిప్రసాదరావు, రోటరీ క్లబ్ సభ్యుడు కన్నెగంటి మురళీకృష్ణ, న్యాయవాది వెలినేని రాఘవయ్య, తెనాలి డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కొల్లూరు సురేష్, కాకతీయ బ్యాంక్ డైరెక్టర్లు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

● జగనన్న నువ్వే మా భవిష్యత్

స్థానిక జగనన్న లే అవుట్‌లో 'జగనన్న నువ్వే మా భవిష్యత్... థ్యాంక్యూ సీఎం సార్' అంటూ ముస్లిం మహిళలు, చిన్నారులు ప్లకార్డులు ప్రదర్శించారు. శనివారం హౌసింగ్ డే పురస్కరించుకుని గృహ నిర్మాణ లబ్ధిదారులతో జిల్లా స్థాయి అధికారులు నిర్వహించిన సమావేశంలో భాగంగా కో-ఆప్షన్ సభ్యులు షేక్ సలీమ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ రామ నవమి రోజు లే-అవుట్‌లో 35 ముస్లిం



కుటుంబాలు గృహాలు నిర్మించుకునేందుకు ముందుకు రాగా, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున శంకుస్థాపన చేశారు. శనివారం మరో 70 మంది గృహాలు కట్టుకునేందుకు ముందుకొచ్చారు.

–భట్టిప్రోలు

పది పరీక్షలకు పగడ్బందీ ఏర్పాట్లు

వేమూరు: పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యా శాఖాధికారి కాజా లక్ష్మీనారాయణ తెలిపారు. వేమూరు ప్రభుత్వం ఉన్నత పాఠశాలల్లో ఏర్పాట్లను శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి 18వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో 2,074 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు చెప్పారు. పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

రేపటి నుంచి పదో తరగతి పరీక్షలు

కర్లపాలెం: పదో తరగతి పరీక్షలు సోమవారం ఉదయం నుంచి ప్రారంభం కానున్నాయని ఎంఈఓ టీయూమనోరంజని శనివారం తెలిపారు.



వేమూరులో పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న మండల విద్యాశాఖాధికారి లక్ష్మీనారాయణ

ఏర్పాట్లు పూర్తయ్యాయని మండల పరిధిలోని యాజలి, ఎంపీ రాజుపాలెం, చింతాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

భట్టిప్రోలులో ప్రముఖుల విగ్రహాల ప్రతిష్ట

భట్టిప్రోలు: భట్టిప్రోలు బౌద్ధ స్థూపం సమీపంలో వివేకానంద విగ్రహ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ప్రముఖుల విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమం శనివారం నిర్వహించారు. సుప్రసిద్ధ గాయకులు ఘంటసాల వెంకటేశ్వరరావు, సుభాష్ చంద్రబోస్, స్వామి వివేకానంద, అల్లూరి సీతారామరాజు, శ్రీ కృష్ణదేవరాయలు విగ్రహాలను నెలకొల్పారు. ప్రముఖ వాస్తు శిల్పి వంగర చలమయ్య సిద్ధాంతి ఈ సందర్భంగా మంతోచ్చరణ నిర్వహించారు. బండారు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాసరావు, కె.చిదంబరం, నాగ రమేష్, తిరువీధుల వెంకటేశ్వర్లు, మూర్తి, చందలూరి రామకోటేశ్వరరావు, సీహెచ్ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.



భట్టిప్రోలులో ప్రముఖుల విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న నిర్వాహకులు

రహదారి భద్రతతో ప్రమాదాల నుంచి రక్షణ

పట్నంబజారు: డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సెల్ సెక్రటరీ కలపాల రత్నకుమార్ చెప్పారు. స్వర్ణభారతీనగర్‌లోని ఆర్టీవో కార్యాలయంలో శనివారం లారీ, స్కూల్ బస్సు, ఆటో డ్రైవర్లకు రహదారి భద్రతలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారుఉ. సదస్సుకు డీటీసీ షేక్ కరీం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి రత్నకుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క డ్రైవర్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. చిన్న చిన్న తప్పిదాలతో ప్రమాదాలు జరిగి పలువురు మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనుకోకుండా ప్రమాదం జరిగితే డ్రైవర్‌తో పాటు ప్రయాణికులకు కూడా బీమా వర్తిస్తుందని తెలిపారు. మోటారు వెహికల్ యాక్ట్‌కు సంబంధించి సుప్రీం కోర్టు, హైకోర్టు జారీ చేసిన చట్టాలపై అవగాహన కల్పించారు. లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ జీవరత్నం మాట్లాడుతూ మైనర్ల ర్యాష్ డ్రైవ్ వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపేవారు అధికమయ్యారని, పలువురు ట్రిపుల్ డ్రైవ్ చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. లైసెన్స్ వచ్చిన తర్వాతే



సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి రత్నకుమార్, పక్కన జీవరత్నం,డీటీసీ కరీం

పిల్లల చేతికి వాహనం ఇవ్వాలని సూచించారు. నియమ, నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలు అరికట్టవచ్చని తెలిపారు. డీటీసీ కరీం మాట్లాడుతూ పూర్తిస్థాయిలో ప్రతి వాహన డ్రైవర్ నిబంధనలు పాటించాలన్నారు. ఎప్పటికప్పుడు రోడ్డు భద్రతకు సంబంధించి నిబంధనలు పాటించనివారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. రహదారి భద్రతకు సంబంధించి డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంవీఐలు గోపాల్, సౌజన్య, ఉషాకిరణ్ పాల్గొన్నారు.

సినిమా రంగం అందరిదీ అయినప్పుడే పరిపూర్ణత

- వీసీ ఆచార్య పి.రాజశేఖర్
- సినిమా- సామాజిక ఔచిత్యంపై నేషనల్ వర్క్‌షాప్ ప్రారంభం

ఏఎన్‌యూ: సినిమా రంగం సమాజంలోని అన్ని వర్గాలది అయినప్పుడే పరిపూర్ణత చోటు చేసుకుంటుందని వీసీ ఆచార్య పి.రాజశేఖర్ తెలిపారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో 'సినిమా- సామాజిక ఔచిత్యం' అనే అంశంపై మూడు రోజులపాటు నిర్వహిస్తున్న నేషనల్ వర్క్‌షాప్‌ను శనివారం వీసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ కోట్లాది రూపాయలు వెచ్చించి భారీ వ్యయంతో చిత్రాలు నిర్మిస్తుండటం వల్ల ప్రతిభ ఉన్న యువత సినిమారంగంలో అడుగు పెట్టలేకపోతున్నారని పేర్కొన్నారు. భారత్ వంటి దేశాలలో అంత ఖర్చు చేసి సినిమాలు నిర్మించాల్సిన అవసరం ఉందా అనేది ప్రశ్నించుకోవాలన్నారు. సినిమా అంటే వినోదం మాత్రమే కాదని, విజ్ఞానం, సంస్కృతి, వివక్షతలను తొలగించేదని పేర్కొన్నారు. ప్రపంచంలో ఏ సంస్కృతి ఆధిపత్యం ఉన్నా అన్ని వర్గాల మనుసులు గెలుచుకునే సామాజిక ఔచిత్యాన్ని సినిమారంగం ఎప్పటికీ అనుసరించాలని సూచించారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత, సినీ దర్శకుడు గిరీష్ కాసరవెల్లి ప్రసంగిస్తూ చాలా సినిమాలలో ప్రారంభంలో సామాజిక, సాంస్కృతిక కోణం ఉన్నప్పటికీ వాటి ముగింపు ఆ



సినీ దర్శకుడు గిరీష్ కాసరవల్లిని సన్మానిస్తున్న వీసీ రాజశేఖర్

కోణంలో ఉండటం లేదన్నారు. దీంతో ప్రేక్షకులకు ఆ సినిమా తమకు అవసరమైన కోణంలో అర్థం చేసుకోలేకపోతున్నారని తెలిపారు. సమాజంలో ఉన్న అనేక సమస్యలకు పరిష్కారం చూపేందుకు సినిమా మంచి వేదిక అన్నారు. సదస్సు డైరెక్టర్ డాక్టర్ జె. మధుబాబు సదస్సు నిర్వహణ ఉద్దేశాన్ని వివరించారు. సినీ దర్శకులు సి.ఉమామహేశ్వరరావు, న్యూఢిల్లీ జామియా యూనివర్సిటీ అధ్యాపకుడు డాక్టర్ కృష్ణ శంకర్, కేరళ సెంట్రల్ యూనివర్సిటీ అధ్యాపకుడు డాక్టర్ వెల్లక్కిల్ రాఘవన్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సీహెచ్ స్వరూపరాణి, ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య శ్రీనివాసరెడ్డి, జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ జి.అనిత ప్రసంగించారు. సినీ విశ్లేషకులు డాక్టర్ రెంటాల జయదేవ, పలువురు సినీరంగ ప్రతినిధులు, యూనివర్సిటీ అధికారులు పాల్గొన్నారు.

పీజీ సీట్ల మంజూరుపై సంబరాలు

గుంటూరు మెడికల్: గుంటూరు వైద్య కళాశాల, గుంటూరు జీజీహెచ్ జనరల్ సర్జరీ వైద్య విభాగంలో పీజీ సీట్లు 19 ఒకేసారి మంజూరవడంపై ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నీలం ప్రభావతి హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆసుపత్రి సూపరింటెండెంట్ కార్యాలయంలో జనరల్ సర్జరీ వైద్య విభాగాధిపతి డాక్టర్ పద్మశ్రీతో కలసి పలువురు వైద్యులు మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరిపారు. ప్రస్తుతం జనరల్ సర్జరీ వైద్య విభాగంలో పది పీజీ సీట్లు ఉండగా, 19 సీట్లు అదనంగా మంజూరు చేస్తూ ఎన్‌ఎంసీ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. జనరల్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ పద్మశ్రీ ఆధ్వర్యంలో ఎన్‌ఎంసీ (నేషనల్ మెడికల్ కమిషన్) తనిఖీల సమయంలో వైద్యులు అన్ని వసతులు ఏర్పాటు చేసి సీట్లు మంజూరయ్యేలా చేశారు. ఈ నేపథ్యంలో పలువురు జనరల్ సర్జరీ వైద్యులు జనరల్ సర్జరీ విభాగాధిపతి



డాక్టర్ ప్రభావతి, డాక్టర్ పద్మశ్రీలను అభినందిస్తున్న వైద్యులు, సిబ్బంది

డాక్టర్ పద్మశ్రీకి, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డెప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సంధ్యావళి, అడ్మినిస్ట్రేటర్ బి.ప్రవీణ్‌కుమార్, పలువురు సర్జరీ వైద్యులు పాల్గొన్నారు.

ఫార్మసీ రంగానికి ఉజ్వల భవిష్యత్



మాట్లాడుతున్న ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు

బాపట్ల: ఫార్మసీ రంగానికి ఉజ్వల భవిష్యత్ ఉందని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. బాపట్ల కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో హాస్టల్ డేని శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ముప్పలనేని మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నతస్థితికి చేరుకోవాలని సూచించారు. కోవిడ్ తరువాత ఫార్మసీ రంగం ప్రాధాన్యం పెరిగిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి మానం నాగేశ్వరరావు, డి.రామ్‌మోహన్‌రావు, దిలీఫ్‌కుమార్, డాక్టర్ వి.సాయికిషోర్ పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కాపాడుకుందాం

కర్లపాలెం: విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కాకుండా కాపాడుకుందామని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బి.శామ్యూల్ పేర్కొన్నారు. ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణకు 700 రోజులుగా నిర్వహిస్తున్న నిరాహార దీక్షలకు మద్దతుగా శనివారం కర్లపాలెంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. శామ్యూల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేసే ప్రయత్నాలను నిలిపివేసి సొంత గనులను కేటాయించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ జె.భాగ్యశ్రీధర్ మాట్లాడుతూ ఎంతో మంది ఉద్యమకారుల బలిదానాల వలన ఆంధ్రులకు వచ్చిన ఉక్కు కర్మాగారంను కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ పేరుతో కార్పోరేట్ బడాబాబులకు దారాదత్తం చేయటం సరైంది కాదన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్మికులు సన్నమూరి శ్రీనివాసరావు, కరిముల్లా, రాఘవాచారి, షంషుద్దీన్ స్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారతదేశం విజ్ఞాన శాస్త్రానికి పుట్టినిల్లు

- కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ శాస్త్ర సలహాదారు డాక్టర్ సతీష్‌రెడ్డి



పుస్తకావిష్కరణ చేస్తున్న డాక్టర్ సతీష్‌రెడ్డి, కేఎల్‌యూ రిజిస్ట్రార్ సుబ్బారావు తదితరులు

తాడేపల్లి రూరల్: భారతదేశం విజ్ఞాన శాస్త్రానికి పుట్టినిల్లు అని కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ శాస్త్ర సలహాదారు డాక్టర్ సతీష్‌రెడ్డి అన్నారు. శనివారం వడ్డేశ్వరంలోని కేఎల్ విశ్వవిద్యాలయంలో స్వాతంత్ర్య సమరంలో విజ్ఞాన శాస్త్రం పుస్తకావిష్కరణ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి సతీష్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనం అలవరుచుకోవాలన్నారు. విజ్ఞాన శాస్త్ర ఆవశ్యకతను అవగతం చేసుకోవాలని చెప్పారు. ఆర్యభట్ట, చరకుడు, సుశ్రుతుడు వంటి మహా శాస్త్రవేత్తలు పూర్వకాలంలోనే భారతదేశంలో విజ్ఞాన శాస్త్రంలో పలు ఆవిష్కరణలు చేశారని గుర్తుచేశారు. మన దేశానికి స్వాతంత్ర్యం రాకముందే జగదీష్ చంద్రబోస్, సర్ సీవీ రామన్, ప్రఫుల్ల చంద్రరే, మహీంద్రాలాల్ వంటి వారు సమాజానికి విజ్ఞాన ఫలాల్ని అందించారని వివరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరంలో భారత శాస్త్రవేత్తలు పుస్తకాన్ని ఆవిష్కరించి, రచయిత జయంత్ సహస్ర బుద్దేను అభినందించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, ప్రొ వైస్ చాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సుబ్రహ్మణ్యం, స్కూల్ ఆఫ్ ప్లానింగ్, ఆర్కిటెక్చర్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ శ్రీకొండ, విజ్ఞాన భారతి ఆంధ్రప్రదేశ్ అధ్యాపకులు డాక్టర్ పి.ఎస్.అవధాని తదితరులు పాల్గొన్నారు.

విజయకీలాద్రిపై వార్షిక వేడుకలు

తాడేపల్లిరూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని సీతానగరం విజయకీలాద్రి దివ్యక్షేత్రంపై అష్ట లక్ష్ములను ప్రతిష్ఠించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రథమ వార్షికోత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామి మంగళాశాసనములతో త్రిదండి అహోబిల రామానుజ జీయర్‌స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఉదయం 8 నుంచి 10 గంటల వరకు తిరుమంజన సేవ,



అలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. 10 గంటల నుంచి సహస్ర నామార్చన, కుంకుమార్చన, ప్రసాద నివేద కార్యక్రమాలు నిర్వహించి అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం 6.30 గంటలకు తిరువీధి సేవలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారని జీయర్ ఆశ్రమ నిర్వాహకులు పురాణం వెంకటాచార్యులు తెలిపారు. కార్యక్రమంలో వేదపాఠశాల విద్యార్థులు, విజయకీలాద్రి అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణానికి సమన్వయంతో పని చేయాలి

జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్

భట్టిప్రోలు: నవరత్నాలు...పేదలందరికి గృహాలు నిర్మించుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బృహత్తరమైన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని బాపట్ల జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జేవీఎస్ఆర్‌కెవీ ప్రసాద్ అన్నారు. భట్టిప్రోలు లే-అవుట్‌లో శనివారం హౌసింగ్ డే పురస్కరించుకుని గృహ నిర్మాణ లబ్ధిదారులతో జిల్లా స్థాయి అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాపట్ల జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి, మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ఎం.హనుమంతరావు, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్, వేమూరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి డాక్టర్ బొంతా అర్జునరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ గృహ నిర్మాణ పథకం పేదల పాలిట వరమని పేర్కొన్నారు. వలంటీర్ల దగ్గర నుంచి మండల స్థాయి అధికారుల వరకు ఏ ఒక్కరూ లే-అవుట్లలో నిర్మాణాలకు తమకు సంబంధం లేదనకుండా పని చేసినప్పుడే నూరు శాతం లక్ష్యాలను చేరుకోగలమని పేర్కొన్నారు. ఇప్పటి వరకు లే అవుట్లలో తాగునీరు, విద్యుత్ సమస్యలు పరిష్కరించినట్లు చెప్పారు. ఇళ్ల నిర్మాణానికి ఇబ్బందులు చెప్పాలని లబ్ధిదారులను కోరారు. తాగునీటి పైపులు ధ్వంసమైనా పట్టించుకోవడం లేదని అధికారుల దృష్టికి తీసుకు రాగా లే-అవుట్లలో పైప్‌లైన్ల మరమ్మతులకు చర్యలు తీసుకునేలా సర్పంచి దారా రవి కిరణ్మయి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శివకృష్ణలతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. సమావేశానికి జిల్లా కలెక్టర్ కె.విజయకృష్ణన్ అనివార్య కారణాల వలన రాలేక పోయారని తెలిపారు. ప్రస్తుతం గృహాలు నిర్మించుకునేందుకు 70 మంది ముందుకు రాగా మరో వారం పదిరోజుల్లో జిల్లా కలెక్టర్ ఈ లే-అవుట్‌ను సందర్శించే నాటికి 100 మంది గృహాలు నిర్మించుకునేందుకు అధికారులు కృషి చేయాలని కోరారు. లే-అవుట్లలో మెరక తోలేందుకు కూడా సన్నాహాలు జరుగుతున్నాయని వివరించారు. సమావేశంలో ఎంపీడీఓ గుమ్మా చంద్రశేఖరరావు, ట్రాన్స్‌కో ఏడీఏ ఎస్.భాస్కరరావు, సర్పంచి దారా రవికిరణ్మయి, ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయ భాస్కరి, ఎంపీటీసీ సభ్యురాలు కొతరపు పద్మావతి, హౌసింగ్ డీఈ రవి కుమార్, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, హౌసింగ్, ట్రాన్స్‌కో ఏఈలు శేతు రామచంద్రరరావు, శివకృష్ణ, రావూరి సౌమ్య, ఏడుకొండలు, భట్టిప్రోలు, వేమూరు మండల సమాఖ్య ఏపీఎంలు గుడిమెట్ల శ్రీమన్నారాయణ, కొండూరు శోభన్, పంచాయతీ కార్యదర్శులు పి.శ్రీనివాసరావు, రామ్‌కుమార్ పాల్గొన్నారు.

వేమూరులో..

వేమూరు: జగనన్న కాలనీ లబ్ధిదారులందరు ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ సునీత పేర్కొన్నారు. వేమూరు మండల కేంద్రంలోని జగనన్న లేఅవుట్‌లో లబ్ధిదారులతో సమావేశం శనివారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో ప్రభుత్వం అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు.



భట్టిప్రోలు లే-అవుట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్

ఉపాధి పనులు కల్పించకుంటే చర్యలు

ప్రజావేదికలో జిల్లా పీడీ శంకర్ నాయక్

పిట్టలవానిపాలెం: మండలంలో ఉపాధి హామీ పథకం కింద పనిచేసింది రూ.5 కోట్ల విలువైన పనులేనా అని డ్వామా పీడీ శంకర్ నాయర్ అసహనం వ్యక్తం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీలలో భాగంగా ప్రజావేదిక శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 14 పంచాయతీలలో పనిదినాలు చాలా తక్కువగా ఉన్నాయని అన్నారు. కూలీలకు ఏడాదికి 100 రోజులు తప్పనిసరిగా పని కల్పించాలని ఆదేశించారు. ఈ ఏడాది ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి దినసరి వేతనం రూ.272లుగా ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. పని కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

మొక్కలు ఎక్కడ ..?

ఉపాధి హామీ పథకంలో నాటినమొక్కలు అధిక శాతం చనిపోయాయని సామాజిక తనిఖీలలో గుర్తించారు. ప్రభుత్వం ఖాజీపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 100 కొబ్బరి మొక్కలు నాటితే 11 మొక్కలు మాత్రమే బతికాయని మిగిలినవి చనిపోయినట్లుగా గుర్తించారు. పాఠశాలలో మొక్కలు చనిపోవడం ఏమిటని ప్రశ్నించారు. పాఠశాలలో నాటిన మొక్కలను విద్యార్థులకు దత్తత ఇవ్వాలని సూచించారు. ఒక మొక్కను పెంచే బాధ్యత ఒక విద్యార్థికి కేటాయించాలని అవసరమైతే ఆ మొక్క వద్ద ఆ విద్యార్థి పేరు రాసేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ షేక్ బాజి, ఎంపీడీఓ పద్మజ, డీఎల్‌డీఓ సువార్త ఉన్నారు.

5న కేంద్ర విధానాలకు నిరసనగా ర్యాలీ

బాపట్ల అర్బన్: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ఢిల్లీలో 5న నిర్వహించనున్న కార్మిక, కర్షక ర్యాలీని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సి.హెచ్.మజుందార్ కోరారు. బాపట్ల పాత బస్టాండ్‌లోని ఆటో స్టాండ్ వద్ద శనివారం పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మజుందార్ మాట్లాడుతూ ఐదు లక్షల మంది ర్యాలీకి హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం ధరలను పెంచి, ఉద్యోగుల హక్కులను విఘాతం కలిగిస్తోందని ఆరోపించారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని ఇచ్చిన హామీ ఇంత వరకు అమలు చేయలేదన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

విద్యుత్ చట్టం తీసుకొచ్చి విద్యుత్ మొత్తాన్ని ప్రైవేటు పరం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు వై.శ్రీనివాసరావు, మూర్తి, కృష్ణ పాల్గొన్నారు.

4న జిల్లా తొలి వసంతం వేడుకలు

బాపట్ల అర్బన్: పద్యం పుట్టిన గడ్డ, తెలుగు తల్లికి పుట్టినిల్లు బాపట్ల జిల్లా తొలి వసంత వేడుకలు ఏప్రిల్ 4 నిర్వహించనున్నట్లు ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పీసీ సాయిబాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కోన రఘుపతి, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పాల్గొంటారన్నారు. ఆంధ్ర రాష్ట్రం చారిత్రక యుగంలోకి ప్రథమంగా ప్రవేశించింది బాపట్ల జిల్లా అన్నారు. దేశంలోనే అత్యంత పురాతనమైన మౌర్యుల కాలానికి సంబంధించిన శాసనాలు బాపట్ల జిల్లాలోని భట్టిప్రోలు బౌద్ధ స్థూపం వద్ద లభ్యమయ్యాయి అన్నారు. ఆంధ్రుల చరిత్ర భట్టిప్రోలు తోనే ప్రారంభమైందని వివరించారు. అలాగే రెండో బుద్ధుడిగా పేరుగాంచిన ఆచార్య నాగార్జునుడి జన్మస్థలం కర్లపాలెం మండలంలోని యాజలి, బాపట్ల జిల్లాలోని చందోలు ఎంతో ప్రసిద్ధి చెందిన గ్రామం కాగా 14వ శతాబ్దంలో జిల్లాలోని అద్దంకి రెడ్డి రాజుల రాజధానిగా వెలుగొందిందని పేర్కొన్నారు. తెలుగులో మొట్టమొదటి పద్య శాసనం బాపట్ల జిల్లా అద్దంకిలో 1900 ప్రాంతంలో లభించిందని చెప్పారు. ఇంత ఘనమైన చరిత్ర కలిగిన బాపట్ల జిల్లా తొలి వసంత వేడుకలు 2023 ఏప్రిల్ 4న రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్లో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. వేడుకల్లో 'హలో బాపట్ల జిల్లా సమాచార దర్శిని' ఆవిష్కరణ కార్యక్రమం రైస్ మిల్లర్స్ అసోసియేషన్, 'సెర్ప్' సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

12 నుంచి బాలికలకు క్రికెట్ ఉచిత కోచింగ్ క్యాంపు

తెనాలి అర్బన్: తెనాలి యంగ్ క్రికెటర్స్ ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ నెల 12 నుంచి బాలికలకు ఉచిత క్రికెట్ కోచింగ్ క్యాంపును నిర్వహించనున్నట్లు ఎస్.సువర్ణరాజు శనివారం ఒకప్రకటనలో తెలిపారు. 15సంవత్సరాలు నిండిన బాలికలకు సీనియర్ కోచ్ డి.వి.పి.జాన్సన్ పర్యవేక్షణలో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న బాలికలు 77807 95880లో సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.